ఆంధ్రప్రదేశ్ సమాచార కమీషన్

(సమాచార హక్కు చట్టం - 2005)

హాకా భవన్, పబ్లిక్ గార్డెన్స్ ఎదురుగా, హైదరాబాద్ - 500 004

ఫోన్ సంబర్లు : 23230245/246, 23230592(ఫ్యాక్స్)

**అప్పీలు సంఖ్య. 3955/ఐసి-డి.ఆర్/2009, తేది. 12-11-2009**

| | | |
|---|---|---|
| అప్పీలుదారు చిరునామా | : | శ్రీ యం.మోహనరావు,<br>తండ్రి రామన్న,<br>ముమ్మిడివరప్పాడు గ్రామం,<br>రావులపాలెం మండలం,<br>తూర్పు గోదావరి జిల్లా. |
| అధికార యంత్రాంగం | :1. | ప్రజా సమాచార అధికారి,<br>మండల రెవిన్యూ కార్యాలయం,<br>కొత్తపేట మండలం,<br>తూర్పు గోదావరి జిల్లా. |
| | 2. | అప్పీలు అధికారి,<br>రెవిన్యూ డివిజనల్ అధికారి,<br>అమలాపురం డివిజన్,<br>తూర్పు గోదావరి జిల్లా. |

**ఉత్తర్వు**

1. తూర్పు గోదావరి జిల్లా, రావులపాలెం మండలం, ముమ్మిడివరప్పాడు గ్రామ నివాసి శ్రీ యం. మోహనరావు తేది. 27-04-2009తో ఒక అప్పీలును దాఖలు చేయగ, తేది. 30-04-2009న కమీషన్‌కు అందింది.

2. తేది. 18-09-2008తో ఒక దరఖాస్తును తూర్పు గోదావరి జిల్లా, కొత్తపేట మండల తహాశీల్దారుకి అప్పీలు దారు దాఖలు చేశారు. అందులో కొత్తపేట గ్రామం నందు గల బాలయోగి వీధి వీర్రాజు అనే వ్యక్తి మరియు అతని భార్య కలిసి రేషన్ కార్డు పొందియున్నారా?, పొందియున్నట్లయితే రేషన్ కార్డు నంబరు, పూర్తి వివరాలు కోరారు. వాటితో పాటు మరో 5 అంశాలకు సమాచారం కోరారు. అయితే తనకు సంబంధిత అధికారి నుండి ఎటువంటి సమాచారం అందలేదని తేది. 07-03-2009తో ఒక అప్పీలును అమలాపురం రెవిన్యూ డివిజనల్ అధికారికి దాఖలు చేశారు. వారి రుపురి నుండి తనకు ఎటువంటి సమాచారం అందలేదని తనకు సమాచారం ఇప్పించాల్సిందిగ ప్రస్తుత అప్పీలులో కోరారు.

3. కమీషన్ అన్ని పక్షాలవారికి నోటీసులు జారీ చేయడమైంది. కేసును తేది. 05-11-09న విచారించడమైంది. అప్పీలుదారు హాజరు కాలేదు. ప్రజా సమాచార అధికారి హాజరైనారు. అప్పీలు అధికారి హాజరైనారు.

4. తేది. 18-09-08న దరఖాస్తు వచ్చిందని ప్రజా సమాచార అధికారి తెలిపారు. తేది. 06-10-08న స్పందించి నట్టు తెలిపారు. తేది. 07-03-09న అప్పీలు దాఖలు చేసినట్టు అప్పీలు అధికారి తెలిపారు. ఎన్నికల విధులలో యున్నామని, తరువాత స్పందిస్తామని అప్పీలుదారుకి తేది. 11-03-09న తపాలా ద్వారా తెలిపినట్టు వివరించారు. డిస్పాచ్ రిజిష్టరు కాపీ కమీషన్‌కు పంపాలని ఆదేశించడమైంది. నిర్దేశించిన గడువులోపు తహాశీల్దారు ఇచ్చిన సమాచారం సరియైనదని, నిర్ధారించి అదే విషయాన్ని అప్పీలుదారుకి తేది. 20-05-09న తెలిపినట్టుగ అప్పీలు అధికారి వివ రించారు.

5. అప్పీలు అధికారి తేది. 05-11-09తో తన అఫిడవిట్టును కమీషన్‌కు దాఖలు చేశారు. పైన పేర్కొన్న పరిస్థితు లను వివరించుతూ అప్పీలు పరిష్కరించుటలో ఉద్దేశ్యపూర్వకంగా జాప్యం చేయలేదని, జరిగిన జాప్యాన్ని మన్నించాలని కమీ షన్‌ను కోరారు.

6. పై పరిణామాలను పరిగణనలోకి తీసుకొని అప్పీలును ముగించడమైంది.

ఆర్.దిలీప్‌రెడ్డి
రాష్ట్ర సమాచార కమీషనర్

అధీకృతాదేశములతో

(జె.శ్రీనివాసులు రెడ్డి)
సహాయ రిజిష్ట్రార్